ఋణి

యన్ కాశింబాబు

వల్ల కాడులో చీకటి సిరా వర్షంలా కురుస్తుంది కీచురాళ్ళ ధ్వనులు చీకటిలో ఈల పాటలు పాడుచున్నట్లుగా వుంది దానికి లయగా బ్రహ్మ రాక్షసుల్లా గాలికి చెట్లు తలలు విరబోసుకొని నృత్యము చేస్తున్నాయి. ఆకాశమునుండి భూమ్మీద కు బాంబులు విసురుతున్నట్లు పిడుగులు పడుతున్నాయి. దూరాన వల్ల కాడులో నక్కలు వికారముగా గీ పెడ్తున్నాయి. మెరుపులకు వల్లకాడులోని పాత పుర్రెలు పాలరాయి ప్రతిమలుగా మెరుస్తున్నాయి.

వర్షంలో శవం తడిసి సరిగ్గా కాలీకాలలేక భూమ్మీద పగసాధిస్తా అన్నట్లు నిప్పుల్లోంచి పైకి లేస్తూంది. వెట్టివాళ్ళ నీ అయస్సు తీరింది అన్నట్లు తమదుడ్డు కర్రలతో బాదుతున్నారు. స్మశాన వాటికకు దగ్గరగా వున్న పట్టాలు మీదనుండి, మెయిల్ తన్నేవరూ, ఆపలేరు అన్నట్లు పోతుంది.

ఆలోచనలలో వున్న రంగయ్యకు మెయిల్ ఒంటి గంటలయిందని అని చెప్పిపోయింది.

రంగయ్య శరీరం రక్తముతోనూ పకూ వర్షానికి పలపలబడిపోతుంది. భుజం మీద వున్న రక్తం కక్కుతున్న శవాన్ని మోస్తూ వూగుతూ నడుస్తున్నాడు, మెరుపులకు పాటిదిబ్బ తళుక్కు మంది. ఔను యిదే తన లచ్చిని పూడ్చి పెట్టిన స్థలము దీని ప్రక్కనే ఈ నర్సిగాడిని పూడ్చి పెట్టాలి. భుజం మీదున్న శవాన్ని ప్రక్కకు దింపాడు. ప్రక్కనే వున్న రెండు అస్థికలను తీసుకున్నాడు. వాటితో తన బలాన్ని ఉపయోగించి గోతిని త్రవ్వుతున్నాడు. వర్షం తుంపరలుగా పడుతుంది.

నర్సిగాడి శవాన్ని బలంగా పూడ్చి పెట్టాడు. వర్షానికి ప్రక్కన పిల్ల కాలువలు కడుతున్న నీటితో తన చేతులు కడుక్కొన్నాడు. రంగయ్య చేతులు తన పంచికి తుడుచుకొన్నాడు. వర్షం చాటుమణిగింది, బొడ్డులో నుంచి పొగాకు వుగాకు తీశాడు. వర్షానికి తడిసింది. నాయాల్ది అనుకొన్నాడు కాలిపోయిన శవం కడనిప్పులు యింకా మిణుక్కు, మిణుక్కు, మంటున్నాయి. దీని తస్సాదియ్యా, అని, పుగాకు అరబెట్టాడు. చుట్ట ముట్టించాడు. పొగ వదులుతూ వల్లకాడు దాటాడు. చీకటిలో తారు రోడ్డు నల్లత్రాచులా మెలికలు తిరిగింది. రంగయ్య యాంత్రికంగా నడుస్తున్నాడు. మనస్సు లచ్చి మీదకు పోతుంది.

ఒకనాడు రంగయ్య పాత దుర్గా మహల్లో క్రొత్త సినిమా వచ్చింది గదా! బేరం తగలొచ్చని రిక్షాతో ప్రత్యక్షమయ్యాడు. ఇంకా రెండో ఆట వదలటానికి అయిదు నిమిషాలు పైనుంది. ఖాతా లీక కొట్టుకడకు వెళ్ళి, బీడీ ముట్టించి

తాపీగా నాలుగు దమ్ములు లాగాడు. అంతలో బెల్లు మ్రోగింది దీని తస్సా దియ్యా, పిక్చరు వదిలేశారు అనుకున్నాడు. వోట్లో బీడిని తుపుక్కున వూపి, గూడ కట్టు పైకి ఎగదోపి. తలగుడ్డ చుట్టాడు. హాల్లో జనం బయటకు వస్తున్నారు. రిక్షా బాబూ! రిక్షా! అంటూ కేకలేయసాగాడు. ఎవరో మహానుభావుడు, బేరం ఆడకుండా రిక్షా ఎక్కి వలందపాలెం పోనీయ్ మన్నాడు ఇంత రేత్రికడ అంత దూరం రాము బాబయ్యా! అన్నాడు దీనముగా రామయ్య నిన్ను సంతోష పెడతాను అన్నాడు. చిన్నగ ఆశ పుట్టింది రంగయ్యకు. తనకు దబ్బంటే ప్రాణం రిక్షా మలుపు త్రిప్పాడు రోడ్డు పరిగెత్తుచున్నట్లు రిక్షా త్రొక్కు తున్నాడు. దిగవలసిన చోట ప్రయాణికు డిను దింపి వేశాడు. ప్రతి ఫలం ఏమి ముట్టుతుందో అని ఆశగా చూశాడు. రూపాయి చేతిలో పెట్టాడు అతను ఏమిటి దొరా! అన్నాడు.

తీసుకోరా గాడిద, ఇంతకంటే ఎక్కువ ఎవరిస్తారురా అంటూ ఇంట్లోకి దూసుకు పోయాడు.

ఈదెమ్మా అంటూ గొణుక్కు న్నాడు. ఇచ్చిన రూపాయిని మూడు ముళ్లు వేసి పంచెకొంగును బొడ్డులోకి దోపాడు తిరుగు బేరం దొరుకుతుందేమో అని నాలుగు వయిపులు పరికించాడు. లాభం లేదనుకున్నాడు. వచ్చిన దారికి రిక్షా త్రొక్కుకుంటూ పోతున్నాడు, పందిరిలో పెట్టిన పెయ్యి వాట్లు బల్బులా చంద్రుడు ఆకాశములో ప్రకాశిస్తున్నాడు ఆ వెన్నె లకు పచ్చిక బీడులు బృందావన్ గార్డె న్సులా వున్నాయి, చల్లని పిల్లగాలులకు మనస్సు అహ్లాదకరముగా యున్నది. రంగడు యాంత్రికముగా, రోడ్డు ఆఫీసు మలుపు తిరిగాడు ఇంతలో ఎవరో-క్యార్ క్యార్ వుంటూ చంటి బిడ్డ ఏడుపు వినిపి స్తుంది, ఏం దబ్బా! ఇంత రేతిరికడ పిల్ల కూన ఏడుపు వినిపిస్తుంది. అనుకొని రంగయ్య ఎనక్కి ముందుకి తల త్రిప్పి చూశాడు ఎవరూ తగల్లేదు తూము కాడ నుండి మరుకు ఏడుపు వినిపిసుంది. బండిని ఒక్కుదరుగా ఆపి వెళ్ళాడు. నాయాల్ది. ఎంత ఘోరం జరిగింది. సియమ్మా . పాపం పెరిగిపోయింది అని తిట్టాడు.

అప్పుడే కని పారేసిన నంటి గుడ్డు బొడ్డు ప్రేగును గోటితో గిల్లి అవతల పారేశాడు.

రిక్షాలో దిండు క్రిందనున్న పాత గడ్డలు తీసి బిడ్డను ఎత్తుకున్నాడు. ఇల్లాంటి బంగారు ఆడకూనను ఎట్టావదలి పెట్ట బుద్దయింది అని రంగయ్య ముద్దు పెట్టుకున్నాడు రిక్షా దిండుపై సంటి గుడ్డును పరుండబెట్టి గూడెంలో తన గుడిశెలోకి వెళ్ళాడు.

రంగయ్య మనస్సు పరిపరి విదము లుగా పోతుంది. ఏందబ్బా' నేనా తాదూ, బొంగరము లేనోడిని. తప్పాదియ్యా! ఈ తూనను చూ స్తు.చే వదిలిపెట్ట బుద్ధి అవ దము లేదు. అద కూనంచే తనకెంతో యిట్టం యిప్పటికీ కూడా రంగడు బేరంలో వచ్చిన డబ్బులతో అర్ధరూపాయి బిళ్ళలుగాని. చక్కెరడాలుగాని. కొను క్కొచ్చి చిన్న అడకూనలకు పంచి పెడు తుంటాడు. ఏమైనాసరే ఈ ఆద కూన నాకు లచ్చిమిలా దొరికింది అనుకొని రంగడు ఆ నాటినుండి లచ్చి అని పిలవ డము మొదలు పెట్టాడు. లచ్చిని సాక డానికి రంగడు ముత్యాలమ్మను చేర దీశాడు. అ రోజునుండి రంగడు రిక్షాబేరం తో లచ్చిని, ముత్యాలని, పోషించు తున్నాడు. రంగడు జీవితం సిమెంటు రోడ్డులా సాఫీగా గడచిపోతుంది.

లక్ష్మి పెరిగి, పెద్దదై, పదహారేళ్ళ నిండు యవ్వనవతి అయింది. ఎవరయినా లక్ష్మిని చూస్తే పేరడగకుండా లక్ష్మి అను కుంటారు.

లక్ష్మి రంగడుపై చూపే ఆ పేక్షకు అతను ముగ్ధుడై పోతున్నాడు. లచ్చిమి "అయ్యా!' అని పిలిస్తే రంగడు హృద యంలో కోటి వీణలు ద్వనిస్తాయి. ముత్యా లని అమ్మా అని పిలిచేది, రంగడుసంతో షించే వాడు. విరబూచిన అడవి పూవులా లచ్చిమి ఎప్పుడు హుషారుగా వుంటుంది. గుడెసెల్లో ఎప్పుడూ హుషారుగా చెంగు చెంగున తిరుగుతూ వుండేది. ఒకరోజున లచ్చిమి 'అయ్యా'' దీపాల పండు గొస్తుంది నాకు క్రొత్త పరికిణీ లంగా తేవాలి అని ముద్దుగా అడిగింది. పరికిణీ ఏమిటమ్మా అన్నాడు ప్రేమగా!

ఆయాల మొదలు కొని రంగడు గుడి సెకు దీపాల పండుగ ప్రొద్దున్నే వచ్చాడు లచ్చిమి, అయ్యను చూడగానే కన్నీరు పెట్టింది. రంగడు! ఏటి, లచ్చీ యీ ఏడుపు అని అడిగాడు అయ్యా! నిన్ను చూడందే ఒక్క రోజు కూడా బ్రతుక లేను ఇన్నాళ్లు ఎక్కడి కెళ్ళావయ్యా అని అడిగింది.

రంగడు గుండె, బావురుమంది. తన లచ్చి కళ్ళు చెమ్మగిల్లడము ఏనాడూ, చూడలేదు. ఇంకా ఎక్కడికి వెళ్ళనమ్మా, నిన్ను వదలి నేను బ్రతకలేనమ్మా అన్నాడు. లచ్చీ! ఈ రోజు దీపాలపండుగ నీకు క్రొత్త పరికిణీ, లంగా, టపాసులు, చూడు అంటూ చేతిలోని ప్యాకెట్టును లచ్చిమికి అందించాడు. లచ్చిమి ప్యాకెట్టు విప్పి చూసింది. లచ్చిమి కండ్లు ఆనంద ముతో మెరిశాయి. అమ్మో! పట్టు అంచు పరికిణీ, గళ్ళలంగా, సినిమాలో ఫ్యాష న్‌లా జాకెట్టు చూసి మురిసి పోసాగింది. లక్ష్మిని ప్రతిరోజూ అలాగే చూస్తూ వుండి పోవాలనిపించింది రంగడుకు.

గూడెం అంతా దీపావళి మూలమున

హడావుడిగా వున్నది వున్న వాళ్లు కంచాలు కొద్దీ తింటున్నారు. లేని వాళ్ళు పిండి కొద్దీ రొట్టె తింటున్నారు. మంచం కోళ్ళదీ కాళ్ళు చాపుకుంటున్నారు. ఏదైనా ఆ రోజు గూడెం హడావుడిగా వుంది. ముత్యాలు, రంగడకు, లచ్చికి, తలంటింది. లచ్చిమి క్రొత్త బట్టలు కట్టుకొని పెండ్లి కూతురలా మస్తాబయింది. నిజంగా నా లచ్చిమి యేనా అనిపించింది రంగడకు. ముత్యాలు వండిన గారెలు, లచ్చిమి. రంగడూ, తిన్నారు. రిక్షా బండికి పసుపు రాసి, కుంకుం బొట్లు పెట్టింది లచ్చిమి. రంగడు ఆశ్చర్యపోయాడు. ఏ జన్మలోనో తన కూతురే ఈ లచ్చిమి అనుకున్నాడు రంగడు.

ఆప్యాయముగా! లచ్చిమిని పిలిచి తల నిమిరాడు. ఇంతలో సూరిగాడు వచ్చి రంగడను పిలిచాడు.

ఏరా! రంగడూ! ఏంది ఇక్కడ కూసున్నావు. జమ్మి చెట్టు కడికోడి పందాలు మా నోగ్గా సాగుతున్నాయట్టా, ఈ మాట యనకో, కరణంగారి దేగోడిందంట. నాయాల్ది. ఈయాల దానిరుణం తీరింది రారా రంగన్నా అన్నాడు. రంగడు భుజం మీద తువ్వాలు వేసుకొని, బనీను జేబులో చెయ్యెట్టాడు. ఆయిదు రూపాయలు, మూడు ఎస్. బీడీలు తగిలి, పావలా బిళ్ళ జేబు చివర కొసలో యిరుక్కుంది. తస్సాదియ్యా ఆయితే ఎళదాం పదరా సూరిగా అన్నాడు. ఇదరు కలసి దారి తీసారు. అరే, రంగడూ, సుబ్బడు దగ్గర మంచి నాటుందంట, ఎల్దామేటి అన్నాడు. నాయాల్ది, ఈయాల పండుగ రోజున ఎల్లకపోతే ఇంకెప్పుడు. ఎల్తాంరా సూరిగా అన్నాడు రంగడు.

సుబ్బడు కొట్టనిండా జనం ఉన్నారు! సీకులు మా జోరుగా కాలుస్తున్నారు. ఆ వాసన గుమ, గమ కొడ్తుంది. అరే సూరిగా మా దావమర్ది నర్సిగాడు ఇక్కడే వున్నాడురా అన్నాడు.

నీ బావమర్ది ఎవరపే అన్నాడు చిరాగ్గా సూరిగాడు. ఆదేరా ముత్యాలు తమ్ముడు. అరేరే క్రిందటి దీపాల పండక్కి నాయాలు గుంటలా వుండేవాడు. నాయాల్ది అప్పుడే గ్లాసు కొడ్తున్నాడు అన్నాడు సూరిగాడు. ఇంతలో నర్సిగాడే పలుకరించాడు, బావో య! నర్సిగా, నీ అక్క రమ్మందిరా! గుడిసెకు. గారెలు వండి నీ కట్టి బెట్టింది అన్నాడు. నా సామిరంగా? గారెలు అంటే నా కిట్టమని మా అప్పకు తెలుసు బావా! అందుకే నాకు అట్టి బెట్టింది అన్నాడు నర్సిగాడు. సుబ్బడు చేతిలో అయిదు కాగితం వుంచి, రంగడకు రెండున్నర నాటుపోయించి. మిగతా రెండున్నరకు నర్సిగాడు గ్లాసు కొట్టేడు ఏం బావా, నేను ముత్యాలప్ప దెగ్గిరికి వెల్తున్నాను. నీవు పందానికి ఎల్లు. అన్నట్లు మునసబుగారి నెమలి కూడా ఓడిందంట, నాయాళ్ళ రుణం తీరింది అని చెప్పి బయలు దేరాడు.

దీపావళి మూలమున, నర్సిగాడు గ్లాసుకో పంచి, లాల్చీ వేసాడు. పచ్చని లాల్చీలోనుండి మెలి తిరిగిన కండలు కొట్టొచ్చినట్లు కనబడుతున్నాయి. త్రాగిన మైకంలో తూలుతూ నడుస్తున్నాడు బూతు పదాలుతో, కూనిరాగలు మార్చి పాడు తున్నాడు. గుడిసె దగ్గరుకు వెళ్ళి తలుపు తట్టాడు లచ్చి తలుపు తీసింది నర్సిగాడు ఒక్కసారిగా ఆశ్చర్యపోయాడు. తిరు నాళ్ళ కెళ్ళినప్పుడు. సినిమాలో చూసిన సావిత్రిలా వుంది లచ్చిమి. నన్ను! నా అప్పేది అని అడిగాడు ప్రక్క గూడెంకు వెళ్ళింది అని సమాధానం యిచ్చింది. నా సామిరంగా! అయితే నువ్వొక్క దానివే వున్న మాట అన్నాడు. లక్ష్మి వణుకు తుంది. లక్ష్మి తలలో పెట్టిన వాసనను, నర్సిగాడి నాటుసారా వాసన మింగేసింది. గుడిసెకున్న ఒకే తలుపును కాలితో అడిమి పెట్టి గడి వేశాడు. లచ్చిమి భయంతో కంపించి పోతుంది. లచ్చిమి చేయి బట్టు కున్నాడు నర్సిగాడు.

అయ్యోయ్, అని అరచింది. అరవకే లచ్చి రేపు పుస్తెకట్టే మొగుడును నేనే కదచే, నా దగ్గర నీకు జంకేమిటి అన్నాడు నర్సిగాడు మాట్లాడుతుంటే నాటు వాసన కొట్టి లచ్చిమి తల నగిలి పోతుంది. మోటైన నర్సిగాడి చేతులో సుకు మార మైనటువంటి లచ్చిమిని రబ్బరు బొమ్మలా నొక్కేస్తున్నాడు. లచ్చిమి స్పృహతప్పిపోయింది. నర్సిగాడు ఆ సమయములో అంబోతులాప్రవర్తించాడు. గబ గబా మట్టికుండలో నుండి చల్లనినీళ్ళు లచ్చి మొహాన కొట్టాడు తెప్పరిల్లింది లక్ష్మి. వెక్కి వెక్కి ఏడుస్తున్న లక్ష్మిని ఏడవకు అని ధైర్యం చెప్పి బయటకు పోయాడు. త్రాగిన మైకంలో నుంచి నర్సి గాడు తేరుకున్నాడు. చేసిన పనిని గురించి బావ రంగడును, తలచుకొని బేజారెత్తి పోయాడు. ఇంకేముంది బావ చంపేస్తా డనుకున్నాడు, అబద్ధమాడి తప్పించుకో వాలని గుండెకు ధైర్యం చెప్పాడు.

లచ్చిమి వొళ్ళంతా హూనమైపోయింది బుగ్గల మీద పడ్డ గాటులకు రక్తం చిందు తుంది. అయ్య తెచ్చిన పరికిణీ, లంగా- జాకెట్టు, చింకినట్లు చిరిగిపోయాయి. ఏడ్చి ఏడ్చి లక్ష్మికి కళ్ళు పుసిరికాయల్లా ఉబ్బి నాయి. ఇంతలో ముత్యాలు ప్రక్క గూడెం నుండి తిరిగివచ్చింది. ఆ అవతా రంలో వున్న లక్ష్మిని చూడగానే ముత్యాలు గుండె బావురుమంది, ఏటి లచ్చి! ఏమి జరిగింది? అని అడిగింది

'చెప్పడానికి నోరు రావడములేదమ్మా! నా బ్రతుకు అన్యాయమైపోయింది,' అంటూ వెక్కి వెక్కి ఏడుస్తుంది.

ఏడుస్తున్న లచ్చిమిని ఓదార్చి అసలు విషయం తెలుసుకుంది ముత్యాలు. అమ్మో! ఈ విషయం రంగడికి తెలియ నీయకూడదని లచ్చిమితో చెప్పింది. ఏడు స్తున్న లచ్చిని ఓదార్చి, ఆమె ఎవడమ

కన్నావే నా తమ్ముడు. నీకు కాబోయే మొగుడు. ఏడవకు, ఆడికిచ్చి పెండ్లి చేయించుతాను. అంది ముత్యాలు.

రంగడు కోడిపందెములు నుండి తిరిగి వచ్చాడు. రంగడు కొత్త నిషాలో వున్నాడు. ముత్యాలు ఇదే సమయమను కొని పెండ్లి ప్రస్తావన ఎత్తింది.

ఏమయ్యా! నీకేమీ పట్టదు. లచ్చి పెరిగి పెద్దదయింది. ఏ వయస్సులో జర గాల్సింది ఆ వయస్సులో జరగాలి. అంది ముత్యాలు.

ఏంటసే నీ గోల. నువ్వెళ్ళు, అన్నాడు.

అసలు నువ్వొత్తి మొద్దు మనిషివి. నిన్ను కట్టుకోవటము నాదే బుద్ధితక్కువ, అన్నది ముత్యాలు.

'ఏటి, ముత్యాలు! యింతకూ నువ్వ నేది లచ్చి పెళ్ళేగా! దానికి పెళ్ళి జేత్తే నేను బతకను. దానిని చూడందే నేనుండ లేను ఏటంటే, అది నా ప్రాణం. నా గడప దాటిందంటే నే నుండలేను, కనుక నీవు రెండేళ్ళు దాకా, దాని పెళ్ళి వూసెత్తావా పళ్ళూడగొడ్తాను, అన్నాడు రంగడు.

అయితే నిన్ను వదలి పెట్టేత్తాను అంది ముత్యాలు. నా మాట వినవోడివి నీ దగ్గరెందుకుంటాను? ఏ జన్మలో ఏ పాపం చేశానో, ఇప్పుడు ఈ బుద్ధితక్కువోడు నన్ను కట్టుకున్నాడు దేవుడో అంటూ శోకాలు మొదలుపెట్టింది.

దీని నోటికి ఇంతకాలం నుండి దురుసుమాటలు రాలేదు. ఈయాల ఏటి యిట్టా మాట్లాడుతుంది అని అరకమీ దున్న దుడ్డుకర్ర పుచ్చుకొని చితకపొడ్చాడు రంగడు మనస్సు బాగోక కక్కిగుడికాడకు వెళ్ళాడు ఇంతలో ముత్యాలు మూటా ముల్లూ సర్దుకొని తమ్ముడు నర్సిగాడింటికి పాలెం పోయింది యింతలో రంగడు గుడినుండి తిరిగివచ్చాడు

లచ్చి వెక్కి-వెక్కి ఏడుస్తూ అయ్యా! ముత్యాలమ్మ మూటాముల్లు తీసుకొని వెళ్ళింది, అంది

లచ్చీ! ఊరుకోమ్మా అది పోతే నీ కెందుకు ఏడుపు? నేనుండగా! అసలు, అదొట్టి గొడ్డుమోతుముండ, దాన్ని కట్టు కోవడం నాదే బుద్ధితక్కువ, అనిలచ్చిమిని సముదాయించాడు లచ్చిని కూడెట్ట మన్నాడు

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

తెల్లమచ్చలు

కోత, కాలుట, దురద, గజ్జి లేక మరే కారణమువలన ఏర్పడిన తెల్ల మచ్చలకయినా 'స్వీటారి' ఉత్తమ ఔషధము. ఒక పాకెట్ ఉచితం, ఇంగ్లీషులో వ్రాయండి.

SRI KRISHNA CHANDRA
VAIDYA (64)
P. O KATRI SARAI (Gaya)

లచ్చి అయ్యకు కూడెట్టి, తను కూడా కూడెట్టుకుంది

ఏదిఏమైనా అన్నం సహించలేదు వాళ్ళి ద్దరకూ, ముత్యాలు లేకుండా ఏ రోజూ, ముద్ద నోట్లో పెట్టలేదు. లచ్చి మరీ వెక్కి వెక్కి ఏడ్చింది.

ఊరుకోమ్మా! అది ఏడకుపోతాది? రేపు యిట్టా తిరిగిరాదు, అన్నాడు రంగడు. రంగడుకు కూడా బాధ కలిగింది తను కట్టుకొని ఈనాటికి పద్దెనిమిదిఏళ్లు నిండి నాయి ప్రాణం ఉస్సూరుమంది. వెళ్ళి పిలుద్దామనుకున్నాడు అసలు తప్పేమీ లేకుండా వెళ్ళింది దాన్నేటి పిలిచేది అను కున్నాడు. చితకకొట్టాననుకో! ఇది కొత్త కాదుగా. మామూలేగా అనుకున్నాడు రం గడు మనస్సులో పోనీయ్! ఎవరి ఖర్మ వారిది అని ఊరుకున్నాడు రంగడు,

రోజులు రంగడి రిక్షాబండి చక్రాల్లా తిరిగిపోతున్నాయి.

ఒకరోజున రంగడు లచ్చిని పిల్చి, ఏమ్మా! ఈయాల్టికి ముత్యాలు వెళ్ళి ఎన్ని రోజులు? అన్నాడు రంగడు.

మూణ్ణెల్లు అంది లచ్చిమి,

అదొట్టి మంకుముండమ్మా! రేవెళ్ళి మీ అమ్మను పిలుచుకొత్తాను అన్నాడు రంగడు.

లచ్చి చాలా సంతోషించింది. అయ్యా బావికడకు నీళ్ళకు ఎల్తున్నాను. నువ్వు పడుకోమంది.

జాగ్రత్తమ్మా! గూడెంవాళ్ళతో వెళ్లు. ఒక్కతివే వెళ్ళకు అన్నాడు.

అట్టాగే అయ్యా! అని కుండ తీసు కొని వెళ్ళిపోయింది.

లచ్చి వెళ్ళగానే రంగడు ఆలోచనలో పడ్డాడు . ముత్యాలును ఎల్లాగైనా పిలు చుకు రావాలి. అన్యాయముగా నా లచ్చి కష్టపడ్తుంటే చూడలేను. నా లచ్చికి ఎన్ని బాధలు వచ్చాయి. ముత్యాలు వెళ్లిన కడనుండి యింటిపనంతా లచ్చికే పట్టింది. రేపెట్లాగైనా ముత్యాలును తీసుకొస్తాను. అని ఆలోచిస్తూ నులకమంచం మీద కునుకు తీశాడు సరిగ్గా ఒక్క కునుకు పట్టిందో లేదో సూరమ్మ పరుగెత్తుకుంటూ వచ్చి లేపింది.

రంగడూ! రంగడూ! లచ్చి మాటా మంతీ లేకుండా బావికడ పడిపోయింది, అని చెప్పింది.

రంగడికి పై ప్రాణాలు పైనే పోయినంత పనైంది. వెంటనే చిన్నపాటి పరుగు లంకించుకున్నాడు గుండె దడ దడ లాడులోంది, ఊరి పోలేరమ్మను మొక్కుకున్నాడు. నా లచ్చిని కాపాడ మన్నాడు గుంపులోంచి చీల్చుకొని వెళ్ళి లచ్చిని భుజాన వేసుకొని గుడిశెకు తీసు కొచ్చి నులకమంచం మీద పడుకో

బెట్టాడు. సూరగాడితో, అచారి డాక్టరు గారికి కబురు పంపించాడు. ఆచారి వెంటనే వచ్చారు. గుడిశెలో వున్న జనాన్ని అందర్నీ బయటకు పొమ్మన్నాడు నాడీ పరీక్షచేసి, ముఖాన నీళ్ళు కొట్టాడు

లచ్చి తెప్పరిల్లింది. భయం భయంగా అయ్యకేసి చూసింది. రంగడు బావురుమన్నాడు.

ఆచారి రంగడిని దొడ్డివైపుకు తీసుకెళ్ళాడు.

ఏమైంది నా లచ్చికి? అచారిగారూ! అని అడిగాడు.

ఆచారి చెప్పలేక నీ లచ్చి గర్భవతి అన్నాడు.

రంగడు అరటిమొదలులా కూలిపోయాడు. అయ్యో! గంగానమ్మతల్లీ! నన్నెంత అన్యాయం చేశావు బంగారం లాటి నా లచ్చికి ఏమిటీ ఖర్మ? నేను ఇది చూడ్డానికేనా నేను బ్రతికున్నది? కూటికీ, కులానికి పేదనైనా. నాకన్న, నీతినిజాయితీలలో గొప్పవాణ్నే నా గూడెమంతా ఏమైంది నీ లచ్చికి అంటే ఏమి చెప్పను? అంటూ రంగడు కుమిలిపోయాడు.

లచ్చిమి నీళ్ళోసుకుందని ఊరంతా అట్టుడికినట్టు ఉడికిపోయింది. రంగడు ముద్దమింగి మూడు రోజు లయింది.

అయ్యా! బువ్వ తిను అంటూ రంగడు చేతులు పట్టుకుంది.

ఈ పని చేసిందెవరే అంటూ జీర బోయిన గొంతుతో అడిగాడు.

నర్సిగాడని తెలుసుకుని, అరేవ్! నర్సీ!—'' అంటూ పిచంగిలా గర్జించాడు చీ! పాపిష్టిదానా! ఆ బ్రతుకు బ్రతికేగంటే శుభ్రంగా ఏ బావిలోనన్నా పడి చావు! అసలు నేనే తప్పుపని చేశానే! ఆ రోజు నంటిగుడ్డుగా నున్నప్పుడే, నీ పీకనులిమి అవతల పారెయ్యలేకపోయానే దేవుడా! అంటూ రంగడు కుమిలి ఏడుస్తున్నాడు.

లచ్చిమి మూడు రోజులు కూడూ, నీళ్ళూ లేకుండా, శవంలా నులకమంచం మీద పడివుంది. రంగడు కూడా అలానే ఉన్నాడు,

రంగడులో ఆవేశం పెరిగింది. రక్తం పొంగి శగలు కక్కింది. ఎముకలు పటక్, పటక్ మంటూ విరచి పండ్లు కటకటా నూరాడు. రంగడు వెర్రిగా యిలా వాగాడు కూటికి, కులానికి నేను పేదనమ్మా! నీతి, నిజాయితీలు అనేవి నా బ్రతుకమ్మ అవి లేని నేను బ్రతికను అవి లేకుండా చేసినవాణ్ణి బ్రతకనివ్వను, అంటూ ఆవేశంతో లేచాడు నరాల్లో పట్టుతప్పి రంగడు క్రింద పడ్డాడు

లచ్చి అలానే నిలబడి రంగడు ముఖాన నీళ్ళు కొట్టింది.

లచ్చిని చూడగానే రంగడు ఏవగించుకున్నాడు కసురుకున్నాడు. నా ముందు నుంచి పొమ్మని కసురుకున్నాడు.

రంగడు అలానే లేచి శక్తిగుడిరోడ్డు వైపుకు దారి తీశాడు. శక్తిగుడి కాడ దాసు గారు హరికథ చెబుతున్నారు. సత్తువలేని కాళ్ళు రంగడిని యాంత్రికముగా కూర్చో బెట్టాయి.

దాసులువారు హరికథలో ఇలా చెప్పారు సీతాదేవి అరణ్యంలో నా వాళ్ల అనే కనీసం దిక్కు లేకుండాపోయింది చివరికి పాడిచ్చే గోవుకీ, కుడితితొట్టె, కట్టెబండి ఈ రెండు నా వాళ్ళు అనే ధైర్యంతో బ్రతుకుతాయి, చివరికి ఆ మహాసాధ్వి సీతాదేవి కనీసము ధైర్యం లేకుండా కష్టాలను గట్టెక్కింది అని చెప్పాడు.

ఈ మాటలు విన్న రంగడుకు, ఎందు వలనో దాసులుగారికి చెయ్యెత్తి నమస్కారం పెట్టాడు. సత్తువలేని కాళ్ళకు సత్తు వచ్చినట్లు అయింది. దాసుగారు ఆ సమయంలో దేవుడిలా కనిపించాడు. నా లచ్చిమికి ఒక దారి చూపించాడను కున్నాడు. అయితే నర్సిగాడికిచ్చి లచ్చిని పెండ్లి చెయ్యాలి. అప్పుడు నా లచ్చి సుఖపడుతుంది. అమ్మా! లచ్మీ! నిన్ను ఎన్ని తిట్టానమ్మా! నిన్ను ఎంత ఈసడించానమ్మా! నా బంగారుతల్లి! నీవు మట్టిలో మాణిక్యానివమ్మ! నీ శీలాన్ని బలవంతంగా పాడుచేసిన నర్సిగాడికి, నీ ఉసురు తగలుతుందమ్మా! నన్ను క్షమించమ్మా! అంటూ, ఈగల్లా ముసురు కుంటున్న ఆలోచనలను, ఓపికలేని దగ్గు తుఫాను, రక్తమనే వరదతో ముంచింది. కాస్త తెప్పరిల్లిన రంగడు దగ్గరకు, సూరిగాడు లాంతరు పుచ్చుకొని పరిగెత్తు కుంటూ వచ్చాడు.

రంగడూ! రంగడూ! నీ యిల్లు తగల బడి పోతోంది లచ్చికూడా దానిలోనే వుంది, అన్నాడు.

రంగడు పాండురంగవిగ్రహంలా స్థంభించిపోయాడు. రేసుగుఱ్ఱంలా పరిగుత్తాడు పూర్తిగా తగలబడిపోయిన గుడిసెను చూసి బావురుమన్నాడు. అప్పటికే, లచ్చిమి భోగిమంటలో ఊకబొందులా కాలిపోయింది. అల్లాంటి లచ్చిమిని చూచి రంగడు గుండెలు పగలుకొట్టు కున్నాడు. అసలు ఏం జరిగింది నా లచ్చికి? అంటూ విస్తుబోయాడు.

సూరిగాడు ఇట్టా అన్నాడు మీ బావ్మొర్ది నీ ముత్యాలుతో యిట్టా అన్నాడంట! ఏమో? లచ్చి ఎవతో? అదెవతో, దానికి నాకు సంబంధము లేదు. దాని ఒంటి మీద ఏనాడూ చెయ్యి ఏయిలేదు. ఆదొట్టి బజారుది. అభం శుభం ఎరగని నా మీదకు తోసింది అన్నాడంట.'

ముత్యాలు వచ్చి అనరాని మాటల్తో నీ లచ్చిని తిట్టి వెళ్ళింది

ఈ మాటలు విన్న రంగడు ఆవేశంతో గుండెలు చీల్చుకుంటూ పిచ్చి

ఎక్కినవాడిలా ఒక్కసారిగా వికటాట్ట హాసము చేశాడు ఒరేయ్, నర్సిగా! బలి, బలి నిన్ను నా లచ్చికి ఊరి పోలేరమ్మకు యాటను బలిచ్చినట్లు ఇస్తారా! అంటూ వెర్రిగా వాగాడు. కాలిపోయిన లచ్చిని చూసి బావురుమంటూ అలాగే చేతుల్లో పెట్టుకొని వల్లకాడులో పాటిదిబ్బ మీద పాతేసి వచ్చాడు.

రాత్రి తొమ్మిదైంది. రంగడు ఆవేశంలో వగరుస్తున్న ఎలుగుబంటిలా ఉన్నాడు గొయ్యి తీసిన మట్టిచేతులు కడగనైనా లేదు. పది గంటలకల్లా గుడిసెకు జేరాడు. సూరిగాడింటి అటకపైనున్న బోతాకత్తి కోసం వెతికాడు. ఎన్నాళ్ళనుంచో స్థిరనివాస మేర్పరచుకున్న బోతాకత్తిని రంగడు స్వాధీనం చేసుకున్నాడు చేతికి వున్న తడిమట్టితో కత్తి మొదలు గీకి పదును పెట్టాడు. ఆకాశంలో బోతాకత్తి రంగులా మబ్బు పట్టింది కత్తికి గుడ్డలు చుట్టి కాలిపోకున్న గుడిశెలో నుంచి తీసుకొచ్చి దాసిన రంగడు రిక్షాబండిలో పెట్టాడు. రిక్షా ఎక్కి సూరిగాడింటి వాకిలి దాటాడు. గాలికి బండి కదలటంలేదు నరాలన్నీ బయటకు కనబడేటట్లు పాలెం వైపుకు బండిని త్రొక్కుతున్నాడు. జోరున కురుస్తున్న వర్షానికి రంగడు యంత్రములా ఏగిపికిపోయి బండి త్రొక్కుతున్నాడు. త్రొక్కుతున్న బండి ఒక్కసారిగా బోల్తా పడి, బోత్రాకత్తి నెత్తిమీద పడి రక్తం చిందుతుంది. కారుతున్న రక్తం కళ్ళల్లో నుండి క్రిందకు జారుతుంది. కళ్ళు బోతాకత్తి కనిపించక, చేతులకు ఆజ్ఞ నిచ్చాయి చేతులకు అడ్డంగా బండి తగులుతుంది అడ్డమువున్న బండిని ఒక్క తోపు తోశాడు. బండి నా అధ్యాయం పూర్తి అయింది అన్నట్లు కాలువలో పడి మునిగి పోయింది. తొడక్రింద వొత్తుకుంటున్న బోతాకత్తిని చూచి ఆనందించి ముద్దు పెట్టుకున్నాడు. కత్తి, చేతిని అయస్కాంతములా గట్టిగా పట్టుకుంది ఫర్లాంగు దూరంలో వున్న పాలెంకు, యమధర్మ రాజులా పరుగెత్తి నర్సిగాడింటికి వెళ్ళాడు. నర్సిగాడు దుప్పటి కప్పుకొని ప్రశాంతముగా పడుకున్నాడు, బోతాకత్తితో పీక మీద ఒక్క వ్రేటు వేశాడు. పిడుగు పడే శబ్దంతో నర్సిగాడి అమ్మో! అన్న కేక కలిసిపోయింది. సగం తెగిన తల, మొండాన్ని ఆశగా వ్రేలాడుతుంది, నర్సిగాడి శవాన్ని పాటిమీద లచ్చిదిబ్బ ప్రక్కన దిబ్బేశాడు.

రంగడు ఆలోచనల్లో తేరుకొని చుట్ట పీక ఆఖరిదమ్ము లాగి చెయ్యి చురుక్కుమంటే అవతల పారేశాడు చీకటిలో ఎదురుగుండా వస్తున్న హెడ్‌లైట్సులాంటి అను యమధర్మరాజు చేతుల్లో నుండి తప్పించుకోలేకపోయాడు, లచ్చీ! అన్న కేకతో లచ్చి దగ్గరకు జేరాడు రంగడు.

ఉదయభాస్కరుండు ప్రశాంతంగా శుభోదయం గావించాడు.